SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

జయరామారావు, కలవటాల

గండికోటచరిత్ర

బెజవాడ, 1925

Record no. 787

Jayarāmārāvu, Kalavaṭāla

Gaṇḍikōṭacaritra

Bejavāḍa, 1925

Record no. 787

జయరామారావు, కలవటాల.
గండికోటచరిత్ర / గ్రంథకర్త కలవటాల జయరామారావు.- 1. కూర్పు.- బెజవాడ : కలవటాల జయరామారావు, 1925.
ii, 16 p. ;18 cm.
Record no. 787

Jayarāmārāvu, Kalavaṭala.
Gaṇḍikōṭacaritra / granthakarta Kalavaṭāla Jayarāmārāvu.- 1. kūrpu.- Bejavāḍa : Kalavaṭāla Jayarāmārāvu, 1925.
ii, 16 p. ;18 cm.
Record no. 787

సింహాద్రి చరిత్ర

S.No. 519

Acc.No.

12952

787

No. 3
భవాని గ్రంథమాల.

అనుబంధ గ్రంథమాల:

గ ం ధి కీ త పో రి వి

గ్రంథకర్త:
కలవటాల జయరామారావు.

ఇది వఱకు వెలువడిన గ్రంథములు.

సువర్ణకేసరి కృష్ణసేన

ఇది యొక కల్పిత నవల. డెమ్మీ సైజున సుమారు 200 పుటలు గలిగి సులభశైలిని వ్రాయబడిన చక్కని నవల. కథాకల్పనము అతిచిత్రముగనున్నది. చదువ మొదలిడిన అంత్యమగు వఱకు చదువ బుద్ధిపొడమును. సువర్ణకేసరీ కృష్ణసేనుల కపములను చదివిన జాలికలుగును. చంపకమాలా చంద్రమల్లుల సాహసకృత్యములను చదివితీరవలసి యున్నది. వెల ఒక రూపాయ మాత్రమే.

గ్రంథకర్త,
కలవటాల జయరామారావు.

కలియుగ దర్పణము

కలిపాతకనిరసనము ! ఖలవిదారక చండశాసనము !

వృద్ధ వివాహములును, అతిబాల్య వివాహములను ఖండించుటకై వ్రాసిన చక్కని నాటకము. సంఘదురాచారములు నిర్భయముగ ఖండింపబడినది. చక్కని పద్యరత్నములతో గ్రంథమంతయు నిండింపబడినది. పద్యములను చదివినచో కడుపుబ్బనవ్వు పుట్టించును. ఆంధ్రభాషయందిట్టి గ్రంథము లెన్నిమో లేవు. కొద్దిప్రతులే గలవు. త్వరపడుడు.

గ్రంథకర్త,
కలవటాల జయరామారావు.

వాణి గ్రంథమాల.
అనుబంధ గ్రంథమాల:—౧

శ్రీరస్తు.

గండికోట చరిత్ర.

గ్రంథకర్త:
కలవటాల జయరామారావు.

Author of
Suvarnakesari Krishnasena & Kaliyuga Darpanam.

ముద్రాపకులు:
వాణీ ప్రెస్, బెజవాడ.

మొదటి కూర్పు 1000 ప్రతులు.

1925

 [వెల రు 0—2—0

అంకితము.

తే. గీ. విజయనగరంబు నందున • వెలసి మున్ను
కొంత కాలము మా గండి • కోట నేలి
ఆంధ్ర భోజుఁడన్ పేరున • యలరినట్టి
"కృష్ణరాయుని" కిత్తునా • కోర్కెదీర.

గ్రంథకర్త:

కలవటాల జయరామారావు.

విజ్ఞప్తి.

మహాశయులారా!

నేను వందొమ్మిది వందల యిరువది మూఁడవ వత్సరమున నొక గ్రంథమాలను నా మిత్రుని అధ్యక్షత క్రింద స్థాపించి నా సంపాదకీయత్వము క్రిందనే జరుపు చుంటిని గాని; అది చాల దినములు జరుగకముందె మా యిరువురికిని అభిప్రాయ భేదములు గలిగినందున నేనా పదవిని మానుకొని స్వంతముగ ఆ గ్రంథమాలకె "భవానీ గ్రంథమాల" యను పేరిడి నాశక్తికొలది భాషామతల్లికి సేవఁ జేయనెంచి యీ చిన్ని పొత్తమును అనుబంధ గ్రంథమాలలో మొదటి గ్రంథముగా ముద్రింప గలిగితిని. ఇటులనే యీ గ్రంథమాల ను సంవత్సరమునకు రెండు గ్రంథములకు దక్కువ లేకుండ వెలువడ జేయుటకుఁ దగిన యేర్పాటు గావింపఁ బడినది. ఇతర గ్రంథమాలల వలె మూఁడు మాసములకు లేక రెండు మాసములకొక గ్రంథమును వెలువడ జేయుటకు దగిన ప్రోత్సాహము లేనందున వీలుపడదయ్యె. ఆంధ్రుల ప్రోత్సాహము గలిగినచో రెండుమాసముల కొక గ్రంథ రత్నమును ఆంధ్రవాణి కంఠమాల నలంకరింపఁ జేయుటకు సిద్ధముగ నున్నాను. ఇంతకు మునుపు నాచే రచింపబడిన గ్రంథములను ప్రతివారును మిగుల పట్టుదలతో చదివి యానందించు చున్నందునను నా యుద్య

మమునకు నా సోదరు లిరువురును చేయూత నొసంగు చున్నం దునను, ఇంతకు మునుపు రచించిన గ్రంథములతోనే గ్రంథ రచననుండి విముఖుడనుగాక మరల గ్రంథరచనకుం గడంగితిని. భాషాభిమాను లెల్లరును దగిన ప్రోత్సాహమొసంగి నన్ను బహు గ్రంథకర్త నగునటులం జేయం బ్రార్థించెద.

నా మిత్రుండును ప్రొద్దుటూరు పుర నివాసియునగు జె. సుబ్బయ్యగారు "గండికోట" యను పేరుతో నొక పుస్తకమును వ్రాసి యుండిరి. ఆ గ్రంథమున ప్రస్తుతము మనము గండికోట కేగిన యేమి కనబడునో వాటిని యున్నదున్నటుల వర్ణించియున్నారు గాని చరిత్రాంశము నొక్కటైనను వ్రాసిన వారు కారు. ఆ కొఱత నెల్లు దీర్పనెంచి గండికోట పుట్టుక మొదలు అంత్యము వఱకుం జరిత్రాంశములం జేర్చి వ్రాయుటయే గాక; యీ దినమున మనము జూచు విశేషములను గూడ సంక్షిప్తముగ వర్ణించి "గండికోట చరిత్ర" యను పేర నీ చిన్ని పొత్తమును బ్రకటించితిని. గండికోటను జూడ నోచనివారీ గ్రంథమును జదివినం జాలునని నొక్కి చెప్పినను అతిశయోక్తి కానేరదు. కాదని అచటి కేగినను యీపొత్తమున వ్రాసిన దానికంటె నెక్కువం జూడం జాలరనియే నా నమ్మకము. చిన్ని ప్రాయమున వ్రాసిన గ్రంథమగుటచేం జెడుగు లుండక మానవు. ప్రాజ్ఞులు గుణములం దీసికొనం బ్రార్థించెద.

జమ్మలమడుగు	ఇట్లు, సంపాదకుండు,
౧౯-౧౦-౧౯౩౯	కలవటాల జయరామారావు.

గండికోట చరిత్ర.

తే. గీ. శాలివాహను శకమిటు • జరుగు చుండం
బదియు రెండువేల్ పదమూండు • వత్సరముల
ప్రాంతమున కాకభూపతి • వాసిఁగన్న
గండికోటను నిర్మించె • ఖ్యాతిం గాంచ.
"కాకభూపతి యెవ్వరు? • గండికోటం
గట్టు పుణ్యంబ దేలాగు • గాంచె?" ననిన
పదియు మూండవ శకమున • ప్రఖ్యాతుండైన
ఓరుగల్లేలు రాజు తా • నోర్వలేక
కాకతీయుల ప్రజ్ఞను • గాను పింప
ఘనతం గాంచుచు నుండెడి • కడప సీమం
గోరి కోరియు వచ్చితాం • గొల్లం గొనెను
కొల్ల గొట్టియుం బోకుండం • గోర్కెం దీర
నేలె "వల్లూరు" నందుండి • యేమనందు
చిన్ని రాజులం గొందఱం • జేర్చి యతండు
నచ్చటచ్చట నియమించి • యరిగెం దాను
వారిలోం గాక భూపతి • బలసమర్థు
డేలుచుండె బొమ్మవలి • యేలికగనుం
బాలనముం జేయుచుండి తాం • బ్రక్కనున్న

కొండ యందున వేటాడఁ ♦ గోరి వెళ్ళి
ఘనతరంబగు తా వొండు ♦ గాంచి వచ్చి
పండితోత్తము లంబిల్వఁ ♦ బంపి తాను
చూచి వచ్చిన దెల్లను ♦ సుంత యేని
విడువకుండఁగఁ జెప్పఁగా ♦ విప్రవరులు
శాకవిభునకుఁ జెప్పి ర ♦ క్కాన నమున
కోట నొకదానిఁ గట్టినఁ ♦ గొప్ప యశము
గూర్చునని; రాజు హర్షించి ♦ కోటఁ గట్టి,
కోరి పేరిడె తా 'గండి ♦ కోట' యనుచు
తుదకు పండ్రెండు వందల ♦ తొంబదేఁడు
శాలివాహను శకమందె ♦ సద్గుణులును
పుణ్యశీలురు హరిహర ♦ బుక్కరాయ
వీరవర్యులు రాజ్యంబు ♦ విజయనగర
పట్టణంబునఁ జేయుచు, ♦ దిట్టలగుచు,
పుణ్యనిధియగు కాశికిఁ ♦ బోయి, వారు
వెంట గంగాజలంబును ♦ బిందె తోడఁ
దెచ్చి, గోదావరీనదీ ♦ తిన్నె సైక
తముల విడిసిరి: నిద్రింపఁ ♦ దలఁచి యచట
నలసి నిద్రించు వారికిఁ ♦ గలను దేవుఁ
డనియె నిట్టులు "భూమిలో ♦ నరయఁ డిచటఁ

గానఁబడు విగ్రహంబులు, ♦ వానిఁ దీసి
కట్టుడీ యాలయంబుల ♦ ఘనతరముగ"
నంత వారలు మేల్కొని ♦ యాస్థలమున
వెదుకఁ గన్పట్టె నాలుగు ♦ విగ్రహములు;
గుత్తి పామిడి పురములఁ ♦ గ్రొత్తగాను
దేవళంబులఁ గట్టిరి ♦ దివ్యముగను;
పిదప వారలు వచించి ♦ పేరుఁ గన్న
మాధవుని యాలయంబును ♦ మహిని వెలయఁ
గోరి నిర్మించి రా గండి ♦ కోట యందు;
కడప మండల మందున ♦ ఘనతఁ గను పు
రమగు నేకశిలానగ ♦ రంబుఁ గలదు
అదియె "ఒంటిమెట్ట" యటంచు ♦ నలరు నిపుడు
రమ్యమైనట్టి కోదండ ♦ రామమూర్తి
గుడినిఁ గట్టిరి వారలా ♦ గుడియుఁ గలదు
నాలుగవ విగ్రహంబట్లు ♦ మేలుఁ గాంచె
పూర్వమునఁ బుట్టె బమ్మెర ♦ పోతన యిట
భాగవతమును రచియించి ♦ భక్తితోడ
నలరి యర్పించె రామున ♦ కంకితముగ;
కడపకును నొంటిమిట్టకుఁ ♦ గలదు నడుమ
సిద్ధవటమను నగరంబు ♦ చిన్నదొకటి

దక్షిణపు కాశియనుపేరఁ ♦ దనరు నదియు
పారుచుండు పినాకిని ♦ ప్రక్కలోని
దక్షిణపు గంగ యనుపేరు ♦ దాని కలరె;

* * * *

* * * *

ఏసుక్రీస్తు గతించిన ♦ యేఁడు నాలు
వేల యేడేండ్లు కడచిన ♦ కాలమందు
మ్లేచ్ఛరాజులు "దక్కను" ♦ మీఁదఁ బడుచు
కాకతీయులఁ దరిమిరి ♦ కరుణ లేక
వినుఁడు క్రీస్తు గతించిన ♦ పిదప తురక
రాజులను బార ద్రోలుచు ♦ రాజులగుచు
నేలు చుండిరి పదుమూఁడు ♦ వేలనాల్గు
పదుల యేఁడుల నాఁడటఁ ♦ బదిలముగను
పూజ్యులన నొప్పు హరిహర ♦ బుక్కరాయ
ఘనులు శాశ్వత కీర్తిని ♦ గండికోట
మండలంబును; దానికి ♦ మనము జూచు
కడప ప్రొద్దుటూర్ జమ్మల ♦ మడుగు;కొన్ని
కందనూల్ మండలములోని ♦ గ్రామములను
జేరె కమలాపురంబును ♦ చిన్న దయ్యు,
పిదప, గ్రీస్తు గతించిన ♦ పదియునైదు

వందలును పది యేఁడుల ♦ ప్రాంతమందు
కృష్ణరాయలు తిరుమలం ♦ గూడి ప్రీతి
గండికోటకుఁ జనుదెంచి ♦ కాంచి పోయె;
కాల మారీతి జరుగంగఁ ♦ గాంచలేక
తురక రాజులుగుమిగూడి ♦ దుడుకుపూని
విజయనగరంబు పై దాడి ♦ వెడలి నారు
యుద్ధ మొక్కటి జరిగె మ ♦ హోగ్రముగను
దానినే మన మెల్లరు ♦ దాళికోట
సమర మనుపేరు తోఁబిల్వఁ ♦ జాలినాము
కదన రంగము నందున ♦ ఖ్యాతిఁగన్న
రామరాజట్టె కూలె దు ♦ రం బొనర్చి
విజయనగర వినాశంబు ♦ వెలసె నటుల
సకల జనులకు గుండెలు ♦ జల్లుమనఁగ;
రామవిభునకు తిరుమల ♦ రాజు నాఁగఁ
బేరు గాంచిన తమ్ముఁడు ♦ వెలయు చుండె
అతనిఁ బిల్చిరి తిరుమల ♦ యనెడి ముద్దు
పేర; నాతఁడు పెనుగొండఁ ♦ జేరె; నితఁడె
కోరిరాయలతో గండి ♦ కోట కేగి
యుండెముందర; పెనుగొండ ♦ నుండియతఁడు
పాలనముఁ జేయు చుండెను ♦ బాగుగాను;

కోరి తిరుమల మనగండి • కోటయందు
తిమ్మనాయని నియమించె • ధీరవరునిఁ
గట్టె నాయఁడు తనపేర • గ్రామ మొకటి
తిమ్మనాయని పేటనా • దివ్యమైన
పేరుఁ బెట్టెను నేఁటికా • పేట కలదు.

* * * *

* * * *

కొంత కాలము జరిగిన • యంత మీఁద
వచ్చి గోల్కొండ నావాబు • బవరమందు
జయము గడియించి, కోటను • సంగ్రహించి,
తురక నావాబు నుంచి, తాఁ • దొలఁగి పోయె
(జడిసి తిరుమల రాయలు • చంద్రగిరికి
పారిపోయె నిఁకేమన • వలయునకట!)
అతనినే "మీరుజుమ్మలా" • యనుచు వ్రాసి
పెట్టియున్నారు కొందఱు • పెద్ద వారు
దుష్టబుద్ధి యటంచును • దూఱినారు
మతవిరోధంబు క్రోధంబు • మదిని బూని
హిందువులఁ జూచినంతనే • హేయపడును
దేవుఁ డనినంతనే దూఱి • తిట్టుచుండు
గుడిని జూచిన నూరక • కోపపడును

కటకటా! యేమి వ్రాయంగ • గలము మేము
మాధవుని యాలయంబున • బాధ పెట్టి
చంపె గోవుల నూటిని • జంకు లేక
నింత కంటెను పాప మిం • కేది కలదు?
విఱుఁగ గొట్టెను ప్రతిమఁ • వెఱపు లేక
గోడలెన్నియొ పడగొట్టె • గుపితుఁ డగుచు
దీని గని మాధవుండు తా • దీనుఁ డగుచు
వెనుక నుండెడి గోడకు • వెఱపుతోడ
తూఁటు నొకదానిఁ జేసుక • తొలఁగె నకట!
నూఁడఁగావచ్చు దానిని • గోడ కిపుడు
మాధవుఁడు చేరె మైదుకూర్ • ఘనము నేఁడు
కాంచవచ్చును దేవుని • గండికోట
మాధవస్వామి యనుపేర • మాన్యులెల్ల
పూజ లొనరించు చున్నారు • పూజ్యులగుచు
ఆలయపు రాలఁ దీసి తా • నచట నొక్క
గొప్పదా మసీదును గట్టె • గొంకు లేక
అదియు "జుమ్మామసీదని" • యలరు నిపుడు
దుష్టుఁడై యేలె కోటను • దొరను బోలి
జీర్ణ దశనున్న కోటను • జేసె బాగు;
రాక్షసులు జేయు నట్టులు • రాజ్యమేలు

మీరుజుమ్లాను ప్రభువు తా ♦ మెచ్చకుండ
గోలకొండకుఁ బిలిపించి ♦ కోపమునను
బట్టి శిక్షింప నాతఁడు ♦ బ్రతుకు లేకఁ
జేరెనౌరంగ జేబును ♦ సిగ్గువిడిచి.

* * * *

* * * *

పదియు నెనిమిది వంద్ధల ♦ వత్సరమున
కడప యబ్దుల్‌నభీ ఖాను ♦ గాంచి వచ్చి
పట్టుకొనె గండికోటను ♦ పదిల ముగను
అంత నావాబు పాలన ♦ మంత మయ్యె
అతని మనుమడుఁ వచ్చి తా ♦ నాయె ప్రభువు
పేరు యబ్దుల్‌నబీ యని ♦ పిలువఁ బడెను.
పదియు నేడవ నలువది ♦ వత్సరముల
వచ్చి మహారాష్ట్ర వీరులు ♦ బట్టు కొనిరి
బీరుడౌచును ఖానెందొ ♦ బెదరి పారె
కడకు నేమాయె నోగాని ♦ కానఁ బడదు
అప్పు డాశ్చర్యముగ వచ్చి ♦ టిప్పు తాను
జేసికొనె కోటఁ దనదిగా ♦ చిక్కు లేకఁ
కాన వచ్చును నేఁటికా ♦ గండికోట
జీర్ణమై యిప్పు డాకోటఁ ♦ జెలఁగు చుండు

శాత్రవుల కభేద్యంబని ♦ జాటఁ బడిన
కోట గోడలు కూలె, నా ♦ కొండ కేగి
కాంచినంతనె కన్నులఁ ♦ గారునీరు
కోట తలుపుల నినుముతో ♦ నీటుగాను
జేసి పెట్టిరి ముందిప్డు ♦ చేయలేరు
వేసి తీసెడి ధీరులు ♦ వెదుక నిపుడు
కానఁబడ కున్న వారలి ♦ క్కాల మేమొ.
కోట ద్వారము దాటిన ♦ గోడప్రక్క
లోయ లున్నవి లోపల, ♦ లోతుఁ గలవి
నాగదరి బోగదరి యని ♦ నామమైన
పేరుఁ బెట్టిరి పూర్వపు ♦ పెద్ద వారు
జలముచే నెల్ల వేళల ♦ నలరు చుండె
తొల్లి తాపస వర్యులు ♦ నుల్ల మలర
దాన మాడుచు నుండిరా ♦ తావు నందు
కాంచ వలెనన్న నీరటఁ ♦ గాన బడదు
కాల విపరీత మిదిగాక ♦ కలదె యొందు.

గండికోటకు మధ్యను ♦ గలదు కొలను
పానకమువంటి నీళ్లనొ ♦ ప్పారు చుండు
ఉత్తరపు దిశఁ కట్టిరి ♦ యెత్తు గాను
కట్టడంబొండు దానిపై ♦ దిట్టనుంచి

వగతు రేతెంచు జాడను • బట్టు మనుచుఁ
గట్టె కట్టడిఁ జేసిర • క్కాలమందు
నేఁడు సహితము దానిని • జూడ వచ్చు
నెక్కి చూచినఁ గనఁబడు • నెంతొ దవ్వు. 176
రొక్కువారలుఁ గనఁబడ • రొక్కరేని
కట్టి యుండిరి ధాన్యపు • కొట్టు నొకటి
నింపు చుండిరి గింజల • నేర్పు తోడ
యుద్ధ సమయంబు నందున • యోధులకును 180
బంచి పెట్టుచు నుండెడి • వారుమున్ను
అది "ముసాఫరు" బంగళా • యయ్యె నిపుడు
మంచి కుర్చీల నక్కడ • నుంచినారు
స్ప్రింగు మంచము లచ్చోటఁ • జెలఁగు చుండు 184
యెటులఁ గట్టిరొ దానిని • యెఱుక పడదు
కట్టు వనివార లిప్పుడు • కంటఁ బడరు
కలవు మందును నునిచెడి • గదులు కొన్ని
చిన్న ద్వారము వాటికిఁ • జేసిపెట్టె 188
యుండిరప్పుడు. వాటిలో • నుండు నిపుడు
గుడ్లగూబలు మఱికొన్ని • కౄరమైన
జంతుజాలము చూచిన • ఝల్లు మనును
భద్రమైనట్టి గృహములు • భటులకుండె 192

గాంచ వలెనన్న శిథిలమై • కానఁ బడవు
మనము జూచిన భగ్గున • మండు కడుపు
చేరువని కానఁబడు పెద్ద • చెఱువు మనకు
కృష్ణరాయలు పౌరుల • కొఱకు దానిఁ 196
గట్టె కాంబోలు లేకున్న • గట్టిగాను
పేరు రాయల చెఱువని • పిలువనేల
నీటితో నెల్లవేళల • నెగడు చెఱువు
దండిగాపైరు నీటితోఁ • బండు చుండు 200
గండికోటలో కఱవు తాఁ • గాన బడదు
కోట పైనుండి క్రిందికి • వాటముగను
పశ్చిమంబున సోపాన • పంక్తి కలదు
వెళ్ళవచ్చును క్రిందికే • వేళనయిన 204
ఏలఁకట్టిరి మెట్టుల • వెందు కనిన
పాగుచుండు పినాకిని • పశ్చిమమున
దాని జలమును పైనుండు దంతిగములు
వెళ్ళి త్రాగుచు నుండెను • వేడ్క తోడ 208
నేఱు దాటియుఁ గొంతద • వ్వేగ గాని
కానఁబడు నగస్త్యులకోన • కన్ను లకును
అచ్చటనె మున్ను ఋషితన • యాశ్రమంబుఁ
జేసి కొని ఘోరతపమును • జేసియుండె 21

శివుని యాలయ మచ్చటఁ ♦ జిన్న దొకటి
కట్టియున్నార లెవ్వరో ♦ ఘనులు మున్ను
పర్వతమునుండి జలధార ♦ పడుచు నుండు
దిగువ నుండెడి కొలనులో ♦ దివ్యముగను
పడెడి నీరంత కాల్వగాఁ ♦ బాఱుచుండు
పెక్కువిధములు చెట్లట ♦ బెరుగు చుండు
మంచి ఫలముల నొసఁగును ♦ మనకు నిపుడు
అల్ల నల్లన పవనుఁడు ♦ చల్ల గాను
వీచు. పోఁబోవ బుద్ధితా ♦ వెడలనీదు
మునుల కాచోటు మిక్కిలి ♦ ముదముఁ గూర్చు
తరలుడీ గండికోటకుఁ ♦ దడవదయ్యె
తప్పుఁ జేసితి మొక దానిఁ ♦ జెప్ప కుండ
కొండలోయను గురిగింజ ♦ కోన గలదు
సూర్య కిరణము లొకటైనఁ ♦ జొరగ రాని
పెద్దతరువులు గుబురుగాఁ ♦ బెరిగి యుండు
కలిసికొని యుండు దంపతుల్ ♦ గలిసినటుల
ముద్దులాడుచు నున్నట్లు ♦ ముదముఁ గూర్చు
మిత్ర భావంబు తోడను ♦ మెలఁగు చుండు
అతిథులను బిల్చి వెంటనే ♦ యలపుఁ దీర్చ
పండు లొసఁగుచు నాకటి ♦ బాధఁదీర్చు
దప్పి దీరంగ నీటిని ♦ ద్రావనిచ్చు

పొందుగా రాలపై నిద్రఁ ♦ బోవ మనును
చల్ల గాలిని వీచును ♦ సంత సమున
నిమ్మళంబుగ నిద్రింప ♦ నెవ్వరేని
కొమ్మలందున దాఁగిన ♦ కోయిలలను
గోరువంకల మరియు మ ♦ యూరములను
పికములంగూర్చి పాడించి ♦ ప్రియముగూర్చి
నిద్దురంబోవఁ జేయును ♦ సద్దు లేక
అహాహా వానిని బొగడంగ ♦ నలవి యగునె
సుందరంబగు ప్రకృతిని ♦ జూడ నెంచు
వార లచ్చోటి కేగిన ♦ బాగుగాను
గాంచ వచ్చును మఱియెటఁ ♦ గాంచలేరు
కొంత దవ్వున నే యొక ♦ గుట్ట కలదు
గుట్టనెక్కినఁ గనఁబడు ♦ గుత్తి కోట
ఇట్టి వానిని గలిగితా ♦ దిట్ట యనుచు
ఘనయశంబును గాంచిన ♦ గండికోట
ఘనులు పాలించుచుండిన ♦ గండికోట
దండధరుఁబోలు భటులుండు ♦ గండికోట
చండవిక్రము లుండిన ♦ గండికోట
దండి యేనుగులుండిన ♦ గండికోట
కనక రాసులఁ గల్గిన ♦ గండికోట

కోరు కోర్కెల నిడుగండి ♦ కోటయందు
యుద్ధములు పెక్కు జరిగెను ♦ యోధవరులు
శత్రువులఁజంపి గ్రామును ♦ జచ్చినారు
రక్త మెగజల్లి నారలు ♦ రణమునందు
ఇట్టి పులిమీసలంబట్టి ♦ యీడ్చువారు
పోరనంగనె పైఁబడ ♦ బోవువారు
దిట్టలంబట్టి భూమికిఁ ♦ గొట్టువారు
వేలకొలఁదిగఁ గోటలో ♦ వెలసినారు
వెదకి చూడఁగ నిప్పుడు ♦ వెలయఁ డొకఁడు
కోతి మూకలఁ జెలరేగు ♦ కోటయిపుడు
కొండముచ్చులు దండిగా ♦ నుండునిపుడు
క్రూరజంతువు లిప్పుడా ♦ కోటనుండు
అట్టివారినిఁ గోల్పోయి ♦ యక్కటకట!
దుఃఖవార్నిధి లోఁబడి ♦ దొర్లుచుండె
దీనులం బ్రోచె మున్నిప్డు ♦ దీనయయ్యె
బ్రోచు వారలు లేరైరి ♦ వృధివి నిపుడు
చెడియుఁ గీర్తినిఁ గోల్పోకఁ ♦ జెలగుచుండు
పూజ్యు లితరుల కిడక తా ♦ భోజనంబుఁ
జేయరని మున్ను పెద్దలుఁ ♦ జెప్పినారు
అట్టులే యిప్పు డాకోట ♦ అతిథులకును

బెట్ట; ఫలవృక్షములఁ దాను ♦ బెంచుచుండె
కోరు వారికిఁ గోటయు ♦ గోరినన్ని
యిచ్చు చుండును లేవని ♦ యెన్నడనదు
అరటి యాకులు కాయలు ♦ నలవి కావు
పండ్లు లెక్కకు మిన్నగాఁ ♦ బండుచుండు
బొంత యరటులు పడియుండు ♦ భూమిమీద
దూది నిమ్మలు చెట్లకుఁ ♦ దూగుచుండు
కలవు నారింజ ఫలములు ♦ వలసినన్ని
సన్ననిమ్మలు తోటలోఁ ♦ జాలనుండు
కలవు సీతాఫలంబులు ♦ గట్టునిండ
మంచి మామిడి పండ్లను ♦ మనకునిచ్చు
మేడి నేరెడు పండ్లకు ♦ మేరలేదు
బలుసు ఫలములతో కొండ ♦ బలిసి యుండు
అట కలీపండ్లఁ జూడఁగా ♦ నలవికావు
బిక్కివండ్లకుఁ బెట్టిన ♦ పేరుకొండ
పనసపండ్లట విరివిగాఁ ♦ బండుచుండు
బంక వెలగలు దాడిమ ♦ ఫలములుండు
కాయ గూరలకచ్చట ♦ కఱువు సున్న
కలవు వంకాయ బెంకాయ ♦ కాకరయును
బీరకాయయు మరినేతి ♦ బీరకాయ

గుమ్మడియు మంచి బూడిద • గుమ్మడియును
దోస, చిక్కుడు, బెండయు • దొరకు నచట
గోరు చిక్కుడు కాయయుఁ • గొదువ లేదు
ఉస్తెకాయలు విరివిగా • నుండు నచట
కంద దుంపల నెక్కుడు • గాంచవచ్చు
కొండముక్కిడి యుసిరిక • మెండుగలవు
ఉల్లగడ్డయు చామయు • నుండు నచట
గోగు చామాకు పులిచింత • కొత్తిమెరయు
ఆకుకూరల లెక్కింప • నలవిగావు
ఆకుదోటల లెక్కింప • నలవిగాదు
వసుపుఁ దోటలు విరివిగాఁ • బండుచుండు
కొదువలేదాయె మా గండి • కోట, కెపుడు
కోటరో! నీవు దుఃఖించి • కుంద వలదు
భయము వలదమ్మ దినములు • బాగుపడును
గండికోటరో! యశమును • గాంచినావు
కాంచు చున్నావు ముందర • గాంచఁ గలవు
పూర్వ యశమబ్బు తప్పదు • పూజ్యురాల!
మాత! నీకిచ్చు జయమును • మాధవుండు
మాత! నీకగు తప్పక • మంగళంబు

సంపూర్ణము.

తుకారాం

(అయిదంకముల నాటకము)

ఇది పురాణసంబంధమగు నాటకరాజము. భక్తిరసము వెల్లివిరియుచున్నది. తుకారాం భక్తియు, శ్రీ శివాజి క్రోధమును, సర్వాహారి చతురబుద్ధి, పద్మపాతివ్రత్యము చదివితీరవలయును. అచ్చయిసిద్ధముగానున్నది. వెల రు 12అణాలుమాత్రమే.

గ్రంథకర్త: కలవటాలజయరామారావు.

గండికోట వినాశము

(THE FALL OF GANDIKOTA)

త్వరలో వెలువడును. త్వరపడుడు.

అయిదంకముల చరిత్రాత్మక నాటకము. తాళికోట యుద్ధము ముగిసిన తర్వాత జరిగినకథ కథాకల్పనము బహు చక్కగనున్నది. గ్రంథకర్త. కలవటాల జయరామారావు.

తయారగుచున్న గ్రంథములు.

గోలకొండ పతనము

ఇందలి కథ గండికోట వినాశము ముగిసి నప్పటినుండి ప్రారంభమైనది. చదివితీరవలసిన నాటకము.

ప్రేమలేఖ

(LOVE LETTER)

ఇది ఒకానొక పురుషుడు తన ప్రియురాలికి వ్రాసినట్లు వ్రాయబడిన చిన్న పద్యకావ్యము. శృంగార రసోపేత చక్కని పద్యములు గలవు.

త్వరపడుడు !   మూడవ రత్నము !!   త్వరపడుడు !!!

రేనాఁటి వీరుఁడు

(చరిత్రాత్మక నవల)

ఇదిపై చరిత్రాత్మకాద్భుతాపరాధరహస్య గర్భితమగు చక్కని సులభశైలిని వ్రాయబడిన నవలా రత్నము. కథాకల్పన మతిచిత్రము. చక్కని భావములు. మరణముపై మరణము. సందేహములపై సందేహములు. పరిశోధనములపై పరిశోధనములు. కథయంతయు నిట్లే అద్భుతరస భరితమై చదువ మొదలిడిన అంత్యమగు వరకు చదువుట మాననీయదు. రేనాటి రెడ్డిప్రముఖుల వింతచర్యలును, వారియాచారములును, కన్నుల గట్టినట్లు వర్ణింప బడినవి. కడప కర్నూలు జిల్లాలను గడగడ వడకించిన యీ వీరుని చారిత్రము చదువ వలసినదే గాని వ్రాయ నలవి గాదు. క్రౌన్ సైజున దళసరి కాగితములపై చక్కగ ముద్రించిన సుమారు 150 పేజీల గ్రంథము. వెల పండ్రెండు అణాలు మాత్రమే. ప్రతి వారును చదివి తీరవలసిన గ్రంథము. కొద్ది ప్రతులు మాత్రమే ముద్రింప బడినవి. ఆలస్యమైనచో ప్రతులు లభించుట దుర్లభము.

వెల రు 0-12-0

వలయువారు:—

భవానీ గ్రంథమాల,
జమ్మలమడుగు,
కడపజిల్లా,
అని వ్రాయవలయును.

END OF
TITLE